ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.22.08.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బీహార్ , పశ్చిమ బెంగాల్ లలో పర్యటిస్తారు. బీహార్ లో దాదాపు 13 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.

2. రాబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం ఇద్దరు పరిశీలకులను నియమించింది.

3. పార్లమెంట్ ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి . గత నెల 21న ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు నిన్నటితో ముగిశాయి.

4. అరుణాచల్ ప్రదేశ్, బీహార్, తూర్పు రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

## PM - BIHAR/WB VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు బీహార్ , పశ్చిమ బెంగాల్ లను సందర్శిస్తారు. బీహార్‌లోని గయాలో నరేంద్రమోదీ ఉదయం 11 గంటలకు 13 వేల కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. రెండు రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు. ఆ తర్వాత , మోదీ గంగా నదిపై ఉన్న ఆంటా - సిమారియా వంతెనను ప్రారంభిస్తారు. కొత్త వంతెన ఉత్తర బీహార్, దక్షిణ బీహార్ మధ్య ప్రయాణించే వాహనాలకు 100

కి.మీ పైగా ప్రయాణ దూరాన్ని తగ్గిస్తుంది. ప్రధానమంత్రి జాతీయ రహదారి -31లోని నాలుగు లేన్ల భక్తియార్‌పూర్ నుండి మోకామా సెక్షన్‌ను కూడా ప్రారంభిస్తారు . ఇది ప్రయాణం, సరుకు రవాణాను మెరుగుపరుస్తుంది. అలాగే బక్సర్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా మోదీ ప్రారంభిస్తారు. ముజఫర్‌పూర్‌లో హోమి భాభా క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను కూడా మోదీ ప్రారంభిస్తారు. గయా - ఢిల్లీ మధ్య అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్, వైశాలి - కోడెర్మా మధ్య బౌద్ధ సర్క్యూట్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. PMAY-గ్రామీణ్ కింద 12 వేల మంది, PMAY-అర్బన్ కింద 4 వేల 260 మంది లబ్ధిదారులకు గృహ ప్రవేశ కార్యక్రమం కూడా జరుగుతుంది. బీహార్ పర్యటన అనంతరం మోదీ... కోల్‌కతాలో సాయంత్రం 4 గంటలకు మెట్రో రైలు సేవలను జెండా ఊపి ప్రారంభిస్తారు. అలాగే, 5 వేల 200 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు . ఈ సందర్భంగా ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## NSD

**ECI-VP**

రాబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం ఇద్దరు పరిశీలకులను నియమించింది. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి సుశీల్ కుమార్ లోహాని, ఆర్థిక మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డి. ఆనందన్ పరిశీలకులుగా నియమితులయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక వచ్చే నెల 9న జరగనుంది. అనారోగ్య కారణాల వల్ల గత నెలలో జగదీప్ ధంఖర్ రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక తప్పనిసరి అయింది. ఇది 17వ ఉపరాష్ట్రపతి ఎన్నిక అవుతుంది. ఉప రాష్ట్రపతిని లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. NDA ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా CP రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయగా , ప్రతిపక్ష ఇండి కూటమి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి B సుదర్శన్ రెడ్డిని పోటీలో నిలబెట్టింది.

## NSD

అమిత్ షా పర్యటన

కేంద్ర హోంమంత్రి అమిత్ షా  ఈరోజు తమిళనాడులో పర్యటిస్తారు. తిరునల్వేలిలో జరిగే బూత్ కమిటీల పార్టీ సమావేశంలో ఆయన పాల్గొంటారు.  అమిత్ షా  పర్యటనకు భద్రతా చర్యగా , తిరునల్వేలి జిల్లాలో ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు డ్రోన్లు , యుఎవి లను ఎగురవేయడం నిషేధించారు.

**NSD**

**PAR- SINE DIE**

పార్లమెంట్ ఉభయ సభలు  నిరవధికంగా వాయిదా పడ్డాయి  .  గత నెల 21న ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు  నిన్నటితో  ముగిశాయి. లోక్‌సభలో  మొదటి వాయిదా తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సభ సమావేశమైనప్పుడు , స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... ఈ సమావేశంలో 14 ప్రభుత్వ బిల్లులు ప్రవేశపెట్టా రని, వీటిలో 12 బిల్లుల ను సభ ఆమోదించిందని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై రెండు రోజుల ప్రత్యేక చర్చ జరిగిందని , ప్రధానమంత్రి నరేంద్రమో దీ  సభకు సమగ్రమైన  సమాధానాన్ని ఇచ్చారని  అన్నారు. భారత అంతరిక్ష  కేంద్రం సాధించిన విజయాలపై సభలో ప్రత్యేక చర్చ  జరిగిందని స్పీకర్ తెలియజేశారు. ఈ  సమావేశాల్లో మొత్తం 419 ప్రశ్నలు అజెండాలో చే ర్చామని,  అయితే సభలో  నిరంతరం అంతరాయాలు ఏర్పడటంతో  ,  55 ప్రశ్నలను మాత్రమే మౌఖిక సమాధానానికి తీసుకోగలిగామని అన్నారు. ఈ  సమావేశాల్లో సభ కేవలం 37 గంటలు మాత్రమే పని  చేసిందని, వివిధ అంశాలపై ప్రతిపక్ష  సభ్యుల అంతరాయాల కారణంగా  సభలో విలువైన సమయం వృధా అయిందని స్పీకర్ ఓం బిర్లా అసంతృప్తి వ్యక్తం చేశారు.

**--------- BYTE OM BIRLA -------**

**NSD**

**RIJIJU-PARLIAMENT**

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు దేశానికి , ప్రభుత్వానికి ఎంతో ఫలవంతం గా జరిగాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. న్యూఢిల్లీలో నిన్న సమావేశాలు ముగిసిన తర్వాత పార్లమెంటు భవనంలో మీడియాతో మాట్లాడుతూ ... చాలా మంది కొత్త ఎంపీలను పార్లమెంటులో మాట్లాడటానికి అనుమతించలేదని , దీనికి ప్రతిపక్షమే బాధ్యత వహించాలని అన్నారు. ప్రతిపక్షాలు సభకు అంతరాయం కలిగించాయని, చర్చకు నిర్ణయించిన సమయంలో పాల్గొనలేదని కిరణ్ రిజిజు విమర్శించారు.

**(BYTE RIJIJU)**

**NSD**

**IMD**

అరుణాచల్ ప్రదేశ్, బీహార్, తూర్పు రాజస్థాన్, గంగా నది పశ్చిమ బెంగాల్, గుజరాత్, జార్ఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, ఒడిశా, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఢిల్లీ , హర్యానా, చండీగఢ్, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర, పంజాబ్,సిక్కింలలో కూడా రాబోయే 2-3 రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బీహార్ , జమ్మూ కాశ్మీర్, లడఖ్, ముజఫరాబాద్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, సిక్కింలతో పాటు కొన్ని ప్రాంతాలలో ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

**NSD**

**MANDAVIYA - SPORTS DAY**

ఈనెల 29న జరిగే జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా పౌరులు ఒక గంట సమయం ఫిట్‌నెస్, ఆటలకు కేటాయించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ కోరారు. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటారు. ఈ సంవత్సరం వేడుకలకు ఫిట్ ఇండియా

మిషన్, భారత క్రీడా పర్యావరణ వ్యవస్థ నాయకత్వం వహిస్తాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈనెల 29 నుండి 31 వరకు మూడు రోజుల పాటు దేశ వ్యాప్తంగా క్రీడా ఉద్యమాన్ని నిర్వహిస్తారు. ఈనెల 31న , దేశ వ్యాప్తంగా ప్రజలు సైకిల్‌పై ఫిట్ ఇండియా ఆదివారాల్లో పాల్గొంటారు.

**NSD**

**SHUKLA MP-I 22.08.2025**

**PM - BIHAR/WB VISIT**

Prime Minister Narendra Modi will visit Bihar and West Bengal today. In Bihar, Mr Modi will lay the foundation stone and inaugurate multiple development projects worth around 13 thousand crore rupees at Gaya at around 11 AM. Prime Minister will also flag off two trains and address the gathering. Thereafter, he will inaugurate Aunta - Simaria bridge project on River Ganga. It will provide direct connectivity between Mokama in Patna and Begusarai. The new bridge will reduce this extra travel distance of more than 100 km for vehicles travelling between North Bihar and South Bihar.

Prime Minister will also inaugurate the four-lane Bakhtiyarpur to Mokama section of NH-31, which will ease congestion, reduce travel time, and enhance passenger and freight movement. Mr Modi will also inaugurate Buxar Thermal Power Plant, which will significantly enhance power generation capacity, improve energy security, and meet the growing electricity demand of the region.

Prime Minister will also inaugurate the Homi Bhabha Cancer Hospital & Research Centre at Muzaffarpur. This state-of-the-art facility will provide advanced and affordable cancer care to patients in Bihar and neighbouring states. Mr Modi will inaugurate the Sewerage Treatment Plant (STP) and Sewerage Network at Munger constructed under Namami Gange. It will help reduce pollution load in the Ganga and improve sanitation facilities in the region. Prime Minister will flag off two trains - Amrit Bharat Express between Gaya and Delhi, and Buddhist Circuit Train between Vaishali and Koderma. Grih Pravesh ceremony of 12,000 rural beneficiaries under PMAY-Gramin and 4,260 beneficiaries under PMAY-Urban will also take place with the symbolic handing over of keys to a few beneficiaries by the Prime Minister.

**In West Bengal,** Prime Minister will flag off metro train services on the newly constructed sections in Kolkata at around 4:15 PM and undertake a metro ride from Jessore Road Metro Station to Jai Hind Bimanbandar and back. Further, he will lay the foundation stone and inaugurate multiple development projects worth over 5,200 crore rupees at Kolkata. He will also address the gathering on the occasion.

**PIB/Dharmendra/Patna/Mail/0418**

**SHUKLA MP-I 22.08.2025**

**ECI-VP OBSERVER**

Election Commission of India has appointed two observers for the upcoming Vice Presidential Election. Additional Secretary of Ministry of Panchayati Raj, Sushil Kumar Lohani and Additional Secretary of Ministry of Finance, D. Anandan have been appointed as observers. The Vice Presidential Election will be held on the 9th of next month. The election has been necessitated due to the resignation of Jagdeep Dhankhar who tendered his resignation last month citing health reasons. This will be the 17th Vice Presidential election. The Vice-President is elected by an Electoral College, which consists of the members of the Lok Sabha and Rajya Sabha. NDA has chosen CP Radhakrishnan as its Vice Presidential candidate, while the opposition INDIA bloc has fielded former Supreme Court Judge B Sudershan Reddy.

**CB/Akshit/Bhupendra/0435**

**SJA NP-I 21-08-2025**

**AMIT SHAHA TN VISIT**

Union Home Minister Amit Shah will be visiting Tamilnadu tomorrow. He will be attending the Party meeting of Booth Committees at Tirunelveli. As a security measure for his visit, flying of drones and UAVs have been prohibited from 8 am to 10 pm at Tirunelveli district.

**<><>Joy/ Chennai/ MAIL/ 2213 HRS.**

**SHUKLA MP-I 22-08-2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Arunachal Pradesh, Bihar, East Rajasthan, Gangetic West Bengal, Gujarat, Jharkhand, Nagaland, Manipur, Mizoram, Tripura, Odisha, Uttarakhand and Madhya Pradesh today. Parts of Delhi, Haryana, Chandigarh, Jammu and Kashmir, Maharashtra, Punjab and Sikkim are also likely to witness heavy rainfall during the next 2-3 days. The weather department also forecast thunderstorms accompanied by lightning and gusty winds in places over Northeast India, along with Bihar, Jammu and Kashmir, Ladakh, Muzaffarabad, Jharkhand, Odisha, Telangana, West Bengal, and Sikkim. According to the Met Department, strong surface winds are expected to prevail today in places over Gangetic West Bengal, Konkan and Goa, Odisha and Saurashtra and Kutch.

**PRIYA/NITIKA/0622**

**SJA NP I 21.8.25**

**MANDAVIYA - SPORTS DAY**

Minister of Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya today urged the citizens across the country to dedicate one hour to fitness and play on National Sports Day to be observed on 29th August. The Day commemorates the birth anniversary of hockey legend Major Dhyan Chand. The Ministry of Youth Affairs and Sports has also announced that the Fit India Mission along with Indian sports ecosystem will lead the celebrations this year. Together they have organised a three-day, pan-India sporting movement from 29th to 31st August. Highlighting India's vision of hosting Olympic and Paralympic Games in 2036, the Ministry has encouraged citizens for mass participation in sports and fitness activities. On 31st August, citizens across the country will participate in Fit India Sundays on Cycle. The Fit India App will launch a feature of the Carbon Savings Incentivisation component to promote eco-friendly habits.

**<><>ARZOO/2207 HRS**